జగనన్నను మళ్లీ ఆశీర్వదించండి

పార్వతీపురంటౌన్: ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన సీఎం జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు కోరారు. ఈ మేరకు 'ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని బుధవారం పార్వతీపురం పట్టణంలోని 8, 9 వార్డుల పరిధిలో నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ముందుగా పార్టీ జెండాను, సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. పారదర్శకపాలన అందిస్తున్న ముఖ్యమంత్రిని మరోసారి ఎన్నుకోవాల్సిన అవసరముందని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్‌చైర్మన్ యిండుపూరు గున్నేష్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మంత్రి రవికుమార్, జేసీఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, మున్సిపల్ కౌన్సిలర్‌లు, కోఆప్షన్ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పార్వతీపురం టౌన్‌ పట్టణంలో నిర్వహించిన వైఎస్సార్‌సీపీ ర్యాలీలో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే జోగారావు

జగనన్నతోనే సమన్యాయం

బలిజిపేట: రాష్ట్రంలో జగనన్న పాలనలోనే అన్ని వర్గాలవారికి సమాన న్యాయం జరుగుతుందని జెడ్పీటీసీ ఎ.రవికుమార్ అన్నారు. ఈ మేరకు బలిజిపేట మండలంలోని అరసాడ సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే? కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జి.ప్రభావతి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, ఎంపీడీఓ కార్యాలయం ఏఓ భానుమూర్తి, పి.రామకృష్ణ, సర్పంచ్ కె.మోహనరావు, జగన్, జి.లక్ష్మణరావు, కె.పాపినాయుడు, కై లాశరావు, సింహాచలం నాయుడు, శంకరరావు, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

జగనన్నతోనే స్వర్ణయుగం..

సాలూరు: రాష్ట్రంలో ప్రస్తుత సంక్షేమ, సువర్ణ పాలన కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. మున్సిపాలిటీ పరిధి రామాకాలనీ సచివాలయం, మండలంలోని కొటియా గ్రూప్ గ్రామాలైన గంజాయిభద్ర సచివాలయ పరిధి ధూళిభద్రలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. అలాగే సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో కూడా సంక్షేమ పాలన కొనసాగాలంటే జగనన్నను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ధూళిభద్రలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, వైస్ చైర్‌పర్సన్ జర్జాపు దీప్తి, వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, ఎంపీడీఓ పార్వతి, ఏఎంసీ చైర్‌పర్సన్ దండి అనంతకుమారి, వైఎస్సార్‌సీపీ నాయకులు బీసు, తదితరులు పాల్గొన్నారు.


బలిజిపేట: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన జెడ్పీటీసీ రవికుమార్

డీ. శిర్లంలో..

మక్కువ: మండలంలోని డీ. శిర్లం గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మావుడి రంగునాయుడు అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి ఆయన గ్రామంలో పర్యటించి, ముఖ్యమంత్రి జగనన్న పాలనలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో సూర్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకట రమేష్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

మరోసారి దీవించండి

పాచిపెంట: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో ప్రజలకు చేసిన మేలును చూసి మరోసారి దీవించాలని జెడ్పీ వైస్ చైర్మన్ కొత్రజన్ని సింహాచలం అన్నారు. మండలంలోని కేరంగి పంచాయతీ నాందేడువలస గ్రామ సచివాలయం పరిధిలో స్థానిక సర్పంచ్ సోముల లచ్చయ్య అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయం పరిధిలో వివిధ లబ్ధిదారులకు అందించిన సంక్షేమ, అభివృద్ధి పథకాలకు సంబంధించిన డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు గొట్టాపు ముత్యాలనాయుడు పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి కోరిపల్లి రవీంద్రనాథ్, ఎంపీటీసీ సభ్యులు డోనేరు లచ్చయ్య, దండి ఏడుకొండలు.. తుమరవల్లి, మిలియాకంచూరు సర్పంచ్‌లు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.


సీతానగరం: సంక్షేమపథకాల డిస్‌ప్లేను ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ ఎం.బాబ్జీ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బి.శ్రీరాములునాయుడు


మక్కువ: ప్రగతిని వివస్తున్న రంగునాయుడు


పాచిపెంట: ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై వివరిస్తున్న ప్రజా ప్రతినిధులు


మున్సిపాలిటీ పరిధి బంగారమ్మకాలనిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, వైస్ చైర్‌పర్సన్ జర్జాపు దీప్తి, వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, మున్సిపల్ కమిషనర్ జయరాం, తదితరులు


సాలూరు: ధూళిభద్రలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ దండి అనంతకుమారి, ఎంపీడీఓ పార్వతి, బీసు, తదితరులు

క్లుప్తంగా

అవగాహన తప్పనిసరి


అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక శాఖాధికారి సుధాకరరావు

సాలూరు: అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక శాఖాధికారి సుధాకరరావు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. గృహాలలో షార్ట్ సర్క్యూట్, గ్యాస్ లీకేజీ, తదితర కారణాలతో ఏ విధంగా అగ్నిప్రమాదాలు సంభవిస్తాయి.. వాటిని ఎలా నివారించాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖాధికారులు, సిబ్బంది సింహాచలం, సీతంనాయుడు, సీతారాం, నాగరాజు, సురేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మండల బడ్జెట్‌కు ఆమోదం


బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న ఎంపీడీఓ బి.కృష్ణ మహేష్‌రెడ్డి

సీతానగరం: మండల పరిషత్ 2023–24 సవరణ బడ్జెట్, 2024–25 అంచనా బడ్జెట్‌ను మండల సమావేశంలో సభ్యులు బుధవారం ఆమోదించారు. ఎంపీపీ బలగ రమణమ్మ అధ్యక్షతన ఎంపీడీఓ బి.కృష్ణ మహేష్‌రెడ్డి మండల సభ్యులతో బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ మేరకు సభాధ్యక్షురాలు బి.రమణమ్మ సూచనలమేరకు ఎంపీడీఓ బి కృష్ణ మహేష్‌రెడ్డి 2023–24 ఆర్థిక సంవత్సరం సవరణ బడ్జెట్‌లో రాబడులు, ఖర్చులు నిర్ధారించి ప్రవేశపెట్టగా సభ ఆమోదం తెలియజేసింది. అలాగే 2024–25 అంచనా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. సమావేశంలో జెడ్పీటీసీ ఎం. బాబ్జీ, వైస్‌ఎంపీపీ టి.సూర్యనారాయణ, మండల పరిషత్ పాలవర్గసభ్యులు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురంటౌన్: పార్వతీపురం మండలంలోని గోపాలపురం గ్రామంలో శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే అలజంగి జోగారావు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన శంకుస్థాపన చేసి ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పి.రమణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

గిరిశిఖర గ్రామాలకు రహదారి సౌకర్యం

సాలూరు: ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి పీడిక రాజన్నదొర కృషితో గిరిశిఖర గ్రామాలకు రహదారి నిర్మాణాలు ముమ్మరంగా సాగుతున్నాయని తోణాం సర్పంచ్ మువ్వల ఆదయ్య అన్నారు. సుమారు 8 కోట్ల రుపాయలతో పీఆర్ ప్రాజెక్ట్‌లో భాగంగా తోణాం – కుడకారుకు నిర్మించనున్న రహదారికి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆదయ్య మాట్లాడుతూ, ఈ రోడ్డు వల్ల చాలా గిరిజన గ్రామాల ప్రజలకు రాకపోకలకు వలు కలుగుతుందన్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సక్రమంగా నిధులు ఖర్చుచేయాలి


మాట్లాడుతున్న ఎంపీడీఓ రామకృష్ణ

తెర్లాం: రాష్ట్ర ప్రభుత్వం నాడు–నేడు కార్యక్రమం కింద తెర్లాం మండలానికి మంజూరు చేసిన ఫేజ్–2 నిధులను సక్రమంగా వినియోగించాలని ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నాడు–నేడు ఫేజ్–2 కింద ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ఆ నిధులతో చేపట్టాల్సిన పనులపై చర్చించారు. నిధుల వినియోగంపై, పనుల నాణ్యతపై పేరెంట్స్ కమిటీలు, ఇంజినీరింగ్ సిబ్బంది అవగాహన పెంపొందించుకోవాలని, పారదర్శకంగా పనులు చేపట్టాలని సూచించారు. సమావేశంలో సీడీపీఓ రాజ్యలక్ష్మి, ఏఈ కిశోర్, ఏఓ డీవీ అప్పారావు, సూపర్‌వైజర్లు ఉషారాణి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

పట్టణ సుందరీకరణకు ప్రాధాన్యం

- ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురం టౌన్: పార్వతీపురం పట్టణ సుందరీకరణకు తొలి ప్రాధ్యాసం ఇస్తున్నామని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పట్టణ ప్రధాన రహదారిలోని డివైడర్‌లపై మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ సుందరీకరణకు ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి నుంచి పాతబస్టాండ్ కూడలి వరకు పర్యావరణానికి మేలు చేసే మొక్కలను నాటామన్నారు. డివైడర్‌పై జింక్ రెయిలింగ్ ఏర్పాటు చేసే పనులను ప్రారంభించామని చెప్పారు. పట్టణ సుందరీకరణ ధ్యేయంగా చర్యలు చేపట్టామని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పట్టణ రూపురేఖలు పూర్తిగా మారుస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోను గౌరీశ్వరి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మంత్రి రవికుమార్, మున్సివల్ కమిషనర్ రామప్పలనాయుడు, కౌన్సిలర్ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే జోగారావు

జేజేఎం పనులు వేగవంతం చేయాలి

- కలెక్టర్ నిషాంత్‌కుమార్

సీతానగరం: జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా జిల్లాలో చేపట్టిన ఇంటింటి కుళాయిల నిర్మాణం నిర్దేశించిన గడువులోగా పూర్తిచేసి ఇంటింటికీ స్వచ్ఛమైన తాగు నీరు పంపిణీ చేయాలని కలెక్టర్ నిషాంత్‌కుమార్ ఆదేశించారు. ఈ మేరకు సీతానగరం మండలంలోని మరిపివలస, అప్పయ్యపేట గ్రామాల్లో జరుగుతున్న ఇంటింటి కుళాయిల పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి సురక్షితమైన నీరు ఎంతో అవసరమని జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికీ మంచినీరు సరఫరా చేసే అవకాశం కలిగిందన్నారు. ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లక్ష్యం మేరకు పనులను సకాలంలో పూర్తి చేసిన వెంటనే బిల్లులు చెల్లింపునకు కొరతలేదన్నారు. జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారి ఒ.ప్రభాకరరావు మాట్లాడుతూ పనుల పురోగతిని వివరించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ హనుమంతరావు, ఏఈ ఆర్.పవన్‌కుమార్, సచివాలయ కన్వీనర్ బి.సూర్యనారాయణ పాల్గొన్నారు.


మరిపివలసలో ఇంటింటి కుళాయి ట్యాప్‌లను పరిశీలిస్తున్న కలెక్టర్ నిషాంత్ కుమార్

మహిళా సంఘాలన్నీ గ్రేడ్–ఏలో ఉండాలి

రాజాం: మహిళా సంఘాలన్నీ ఏ గ్రేడ్‌లో ఉండాలని, ఆ మేరకు వైఎస్సార్ క్రాంతి పథంలోని ప్రతీ ఒక్క ఉద్యోగి కృషిచేయాలని డీఆర్‌డీఏ జిల్లా పీడీ ఎ.కళ్యాణచక్రవర్తి అన్నారు. రాజాం వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద తెర్లాం, వంగర, రాజాం మండలాల వైకేపీ సీసీలు, వీఓఏలతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ సంఘ సమావేశాలకు వైకేపీ సిబ్బంది తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. స్త్రీనిధి, ఉన్నతి, సీఐఎఫ్ రుణాలు సభ్యులందరికీ మంజూరు చేయడంతో పాటు వాటిని తిరిగి సకాలంలో రికవరీ చేయాలన్నారు. నిధుల దుర్వినియోగం చేసిన సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతీ గ్రామ సంఘం పరిధిలో కనీసం ఇద్దరు సభ్యులకు పీఎంఈజీపీ రుణాలు మంజూరు చేసి, వారితో స్వయం ఉపాధి పరిశ్రమలు నెలకొల్పేలా చేయాలని, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఆడిట్‌లకు సహకరించాలని, మహాజన సభలు, గ్రామైఖ్య సంఘ ఎన్నికలు సకాలంలో పూర్తిచేయాలన్నారు. అంతర్గత ఆడిట్‌లో గుర్తించిన లోపాలను తక్షణమే సరిచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైకేపీ ఏపీడీ సావిత్రి, ఏసీ ఎ.చిరంజీవి, స్త్రీనిధి ఏజీఎం ఉమామహేశ్వరరావు, ఫైనాన్స్ డీపీఎం లక్ష్మునాయుడు, ఏపీఎంలు ఎస్.అప్పలనాయుడు, కె.హేమలత, దధికుమార్, చక్రపాణి, మోహన్, సుధాకర్, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ నిధి ద్వారా రూ.200 కోట్ల రుణాలు

- డీఆర్‌డీఏ పీడీ కల్యాణ చక్రవర్తి

బొబ్బిలి: జిల్లాలో ఉన్న 40,600కు పైగా డ్వాక్రా సంఘాలు, 4.50లక్షల మంది డ్వాక్రా మహిళలకు ఈ ఏడాది రూ.1100కోట్ల బ్యాంకు లింకేజీ, రూ.200 కోట్ల స్త్రీనిధి రుణాలు ఇవ్వగా వారు సక్రమంగా చెల్లిస్తున్నారని డీఆర్‌డీఏ పీడీ ఎ.కల్యాణ చక్రవర్తి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన మండల సమాఖ్యల వారీగా సంఘాలు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మహిళా సంఘాలు సక్రమంగా చెల్లింపులు చేస్తుండడంతో బ్యాంకర్లు రుణ పరిమితిని పెంచుతున్నారని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 40,600మంది డ్వాక్రామహిళలకు రుణ పరిమితి ద్వారా అందిన మొత్తంతో వివిధ వనరుల ఉత్పత్తి యూనిట్లు పెట్టించడం కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యక్తిగత రుణాల స్థానే యూనిట్ల స్థాపన వలన ఆర్థిక పురోగతి లభిస్తుందన్న విషయాన్ని తెలియజేస్తూ చైతన్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నామని పీడీ తెలిపారు. సమీక్షలో ఏపీడీ కె.సావిత్రి, డీపీఎం జె.లక్ష్మునాయుడు, ఏరియా కోఆర్డినేటర్ బి.రవికుమార్, స్త్రీ నిధి ఏజీఎం ఉమామహేశ్వర రావు, ఏపీఎం పి.శ్రీనివాసరావు, పక్కి భాగ్యలక్ష్మి, ఎ.రత్నకుమార్, వీఓఏలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పీడీ కల్యాణ చక్రవర్తి

డిసెంబరు 1న అవగాహన ర్యాలీ

పార్వతీపురంటౌన్: ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినాన్ని పురస్కరించుకుని ప్రజలకు అవగాహన కల్పించడానికి శుక్రవారం కలెక్టరేట్ నుంచి ఎన్‌జీఓ హోమ్ వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డి.భాస్కరరావు తెలిపారు. డిసెంబరు 1వ తేదీ ఉదయం 9.30 గంటలకు కలెక్టరేట్ వద్ద కలెక్టర్ నిషాంత్‌కుమార్ ర్యాలీని ప్రారంభిస్తారన్నారు. ఈ ర్యాలీలో స్వచ్ఛంద సంస్థలు, ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్, యువత పాల్గొంటారని, జిల్లా వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

మత్తుకు బానిసైతే జీవితాలు నాశనం


మాట్లాడుతున్న ఏఎస్పీ వెంకటరావు

బొబ్బిలి: నిషేధిత మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వైపు యువత ఆకర్షితులు కావద్దని, వాటి వినియోగం, రవాణా ఎక్కడ జరిగినా అధికారులకు, 14500 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని ఎస్‌ఈబీ ఏఎస్పీ ఎస్.వెంకటరావు, అసిస్టెంట్ కలెక్టర్ బి.సహదిత్ వెంకట త్రివినాగ్ అన్నారు. స్థానిక ట్రిపుల్ ఎస్ డిగ్రీ కాలేజ్‌లో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మత్తు పదార్థాల వినియోగం వలన శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా, సమాజికంగా ఏవిధంగా నష్టపోతామో విద్యార్థులకు వివరించారు. అనంతరం పట్టణంలోని పలు కూడళ్ల మీదుగా ర్యాలీ నిర్వహించారు. సీఐ ఆర్.జైభీమ్, కాలేజీ వ్యవస్థాపకులు రౌతు రామ్మూర్తినాయుడు, కరస్పాండెంట్ రౌతు వాసుదేవరావు, ప్రిన్సిపాల్ రెడ్డి మోహనరావు, అధ్యాపకులు, ఎస్‌ఈబీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి రికార్డులను అప్‌డేట్ చేయాలి

బాడంగి: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకానికి సంబంధించిన ఏడు రిజిస్టర్లతో పాటు పంచాయతీల్లో నిర్వహిస్తున్న ఎంసీసీ రికార్డులను ఎప్పటికప్పుడు ఆధునీకరించుకోవాలని ఎంపీడీఓ ఆంజనేయులు అన్నారు. స్థానిక ఉపాధిహామీ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో బుధవారం సమావేశం నిర్వహించారు. రికార్డుల నిర్వహణ, అప్‌డేషన్‌పై ఆరాతీశారు. పనులు ప్రతిపాదించినపుడే నాణ్యతపరమైన అంశాలను దృష్టిలో పెట్టుకుని అంచనాలు రూపొందించాలన్నారు. ఏసీ బుజ్జి మాట్లాడుతూ.. ఉపాధి పని కావాలని కోరిన వెంటనే పనులు కల్పించడం జరుగుతుందన్నారు. ఆర్‌ఎఫ్‌ఆర్ పట్టాలున్న రైతులకు 150 రోజుల వరకు పని కల్పిస్తామన్నారు.

రక్తహీనత నివారణే లక్ష్యం


విద్యార్థులకు వైద్యపరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

రామభద్రపురం: రక్తహీనత లేని రాష్ట్రంగా తయారు చేయడమే ప్రభుత్వం లక్ష్యమని వైద్యాధికారి దిలీప్‌కుమార్ అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం రక్తపరీక్షలు చేశారు. రక్తహీనతతో బాధపడుతున్న వారితో ఐరన్ మాత్రలు మింగించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ.. విద్యార్థులు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బాలికల్లో రక్తహీనత నిర్మూలనకు ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోందన్నారు. రక్తహీనతతో బాధపడేవారిని గుర్తించి సరైన పోషకాహారం, ఐరన్ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.కామేశ్వరరావు, హెల్త్ సూపర్‌వైజర్ వాసుదేవరావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌కు భూమిపూజ

సీతానగరం: మండలకేంద్రంలోని సుంకరివీధిలో కమ్యూనిటీహాల్ భవన నిర్మాణానికి బుధవారం భూమిపూజ జరిగింది. ఈ మేరకు ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆధ్వర్యంలో బుధవారం ఎంపీ గొడ్డేటి మాధవి, రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ ఎం.శ్రీకాంత్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజలకు అవసరమైన సామాజిక పరమైన భవనాలనిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ (కల్యాణమంటపం) భవనం నిర్మాణానికి మొదటివిడతగా రూ 20 లక్షలు విడుదల చేసినట్లు తెలియజేశారు. తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ చైర్మన్ ఎం శ్రీకాంత్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని దశాబ్దాల కాలంగా సుంకరివీధి ప్రజలు ఎదురు చూస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణం కల ఎమ్మెల్యే అలజంగి జోగారావు కృషిఫలితంగా నేరవేరిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బి.రమణమ్మ, జెడ్పీటీసీ ఎం బాబ్జీ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బి.చిట్టిరాజు, చెలికాని గోపాలకృష్ణ, సర్పంచ్ జె.తేరేజమ్మ, ఎంపీటీసీలు బి.కుసుమ, ఎస్.గౌరి, భవన నిర్మాణ కమిటీ సభ్యులు, ఇంజినీరింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.


కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ ఎం శ్రీకాంత్

ఆడుదాం–ఆంధ్రాలో వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం– ఆంధ్రా క్రీడాపోటీల్లో 15 సంవత్సరాలు పైబడిన యువతీ,యువకులు పాల్గొనాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు,ఎంపీ గొడ్డేటి మాధవి,కాపు కార్పొరేషన్ చైర్మన్ ఎం శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం సీతానగరంలో కమ్యూనిటీ హాల్‌భవనం నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం వారు ప్రభుత్వం సమకూర్చిన ఆడుదాం– ఆంధ్రా పోస్టర్లను జిల్లా స్పోర్ట్స్ అసోసియేషన్ నాయకులు డీటీ గాంధీ, ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.

ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన కల్పించాలి


మాట్లాడుతున్న డీఆర్‌ఓ వెంకటరావు

పార్వతీపురం: సాధారణ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా ఓటర్లకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లపై అవగాహన కల్పించాలని పార్వతీపురం మన్యం జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేస్తున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ప్రదర్శన సెంటర్లకు ఎన్నికల అధికారిగా నియమితులైన అధీకృత అధికారుల శిక్షణ తరగతులను కలెక్టరేట్‌లోని కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా నీటియాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.రామచంద్రరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ శిక్షణలో డీఆర్‌ఓ మాట్లాడుతూ ఈవీఎం, వీవీ ప్యాట్ పనితీరు, ఓటువేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా ఎన్నికల కార్యాలయం, రిటర్నింగ్ అధికారి ప్రధాన కార్యాలయం, రెవెన్యూ సబ్ డివిజన్ అధికారుల వద్ద శాశ్వత సెంటర్లు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొబైల్ ప్రదర్శన వ్యాన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన అధికారులు ప్రదర్శన సెంటర్లకు వచ్చే ఓటర్లకు ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతి వాహనానికి షెడ్యూల్ ఇవ్వనున్నామని, షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో ముందుగా ప్రచారం చేయాలని, అందుకు గ్రామంలోని బీఎల్‌ఓలు, సచివాలయ సిబ్బంది సహకారం తీసుకోవాలని సూచించారు.